తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
21 మార్చి 2024
పేజీలు : 08



# ఉక్కు సంకల్పం

- ఏళ్ల తరబడి బయ్యారం ఉక్కుకర్మాగారంపై సాగదీత
- పరిశ్రమకు అనుకూలమైన ఖనిజ సంపద లేదని తేల్చిన కేంద్ర మంత్రి
- మంత్రి మాటలతో భగ్గుమన్న తెలంగాణ
- ఎన్నికల వేళలో మళ్ళీ తెరపైకి 'బయ్యారం ఉక్కు కర్మాగారం'
- వాస్తవాలను ప్రక్కన పెట్టి స్వార్థపూరితంగా కొందరి 'కుట్రలు'



**బయ్యారం, మార్చి20 (జనంసాక్షి) :** బయ్యారం ఉక్కు తెలంగాణ హక్కు అని నినదించని పార్టీ తెలంగాణాలో లేదు..అన్ని రాజకీయ పార్టీలు బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ పెట్టాలని డిమాండ్ చేశాయి కానీ ఉమ్మడి రాష్ట్ర విభజించే సమయంలో బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెడతామని కేంద్రం హామీ ఇచ్చింది చట్టంలో పెట్టింది అయితే ఇక్కడ ఓ లిటిగేషన్ పెట్టింది.ఉక్కు ఫ్యాక్టరీ పెడతామని కాకుండా పరిశీలిస్తామని పెట్టింది.ఈ ఒక్క లొసుగును అడ్డం పెట్టుకుని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి ఉరి వేసేశారు ప్రస్తుత ఎన్డీఏ తో పాటు నాటి యూపీఎ ప్రభుత్వాలు. రాజకీయానికి వాడుకుంటూ అటు బీజేపీ ఇటు కాంగ్రెస్ మొత్తానికి ఆ ఫ్యాక్టరీ ఆశలు పెట్టుకోవద్దని ప్రజలకు సంకేతం ఇచ్చారు.ఇంకా విషాదం ఏమిటంటే ఎప్పుడు అవసరమయితే అప్పుడు రాజకీయం కోసం ఈ ఫ్యాక్టరీని తెరపైకి తీసుకు వస్తూంటారు నాయకులు.ప్రజల సెంటిమెంట్లతో ఆడుకుంటారు కానీ ఒక్క అడుగు కూడా ముందుకు పడదు.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం చర్లపల్లి సమీపంలోని పెద్దగుట్టతో పాటు రామచంద్రాపురం, మొట్ల తిమ్మాపురం అటవీ ప్రాంతంలో 60 శాతం పైగా ఇనుప ఖనిజ నిక్షేపాలు అపారంగా ఉన్నాయి.ఇక్కడ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తే స్థానిక యువతకు ఉపాధితో పాటు ప్రభుత్వానికి లాభదాయకంగా ఉంటుందని నాటి యూపిఏ ప్రభుత్వ పెద్దలపై ఉద్యమ సమయంలోనే ఒత్తిడి పెంచిన ఎట్టకేలకు శ్రీకృష్ణ కమిటీ సర్వే సూచించిన సూచనల మేరకు విభజన చట్టంలో బయ్యారం ఉక్కు కర్మాగారం ప్రస్తావన పొందుపర్చారు.సెయిల్ ఆధ్వర్యంలో రూ.30వేల కోట్లతో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ నిర్మించే అంశాన్ని పరిశీలిస్తామని చట్టంలో పేర్కొన్నారు. ఏడేళ్ల పాటు పరిశీలన జరిగిన కేంద్రం ప్రైవేట్ సెక్టార్‌లో స్టీల్ తక్కువ ధరకు దొరుకుతున్నదని అందువల్ల పరిశ్రమ నిర్మించడం సాధ్యం కాదని మోడీ సర్కార్ తప్పుకున్నారు.బయ్యారంలో నాణ్యమైన ఖనిజం లేదని ప్రకటించగా రాష్ట్రంలో ఒక్కసారిగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు మొదలయ్యాయి.దీంతో ఇక్కడి ప్రజల్లో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా మోసం మిగతా 2లో..



# సరిహద్దుల్లో హై అలర్ట్

**కోటపల్లి మార్చి 20 (జనంసాక్షి) :** రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన రామగుండము కమీషనర్ రేట్ పరిదిలోని మంచిర్యాల జిల్లా, జైపూర్ సబ్ డివిషన్, చెన్నూర్ రూరల్ సర్కిల్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిది లోని అంతరాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ మరియు మావోయిస్టు ప్రభావిత గ్రామాలైన అన్నారం గ్రామం లోని పోలింగ్ కేంద్రాన్ని మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్ తో కలిసి సందర్శించారు. ఎన్నికల నేపథ్యంలో అసాంఘిక కార్యకలపాలకు తావివ్వకుండా ముందస్తు చర్యలలో సిర్వంచ నుండి అంతర్రాష్ట్ర బ్రిడ్జ్ మీదుగా రాకపోకలను సాగిస్తున్న వాహనలను, చెన్నూర్ ప్రాంతం నుండి వస్తున్న వాహనలను నిలిపి, అనుమానితులను ప్రశ్నించారు. వాహనాలను పోలీసు అధికారుల సహాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అక్కడ విధుల్లో ఉన్న అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్పోస్టులు కీలకపాత్ర వ్యవహరిస్తాయని అన్నారు. మంచిర్యాల జోన్ చెక్ పోస్ట్ లలో సాయుధ బలగాలతో కూడిన పహారాతో పకడ్బందీగా చెక్ పోస్టులు మిగతా 2లో..

## సైబర్ మోసానికి గురైతే
# చేయండి ఇలా



**బెల్లంపల్లి, మార్చి 20, (జనంసాక్షి) :** సైబర్ దునియా విస్తృతి పెరిగే కొద్దీ విశృంఖలత్వమూ పెచ్చరిల్లుతున్నది. మన అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దాడులకు పాల్పడుతున్నారు ఫ్రాడ్ స్టర్లు. మన బలహీనతలను వారి బలంగా మలుచు కుంటున్నారు. అత్యాశకు పోయే వారిని అమాంతం ముంచేస్తున్నారు. సందేశం రూపంలోనో, లింక్ ద్వారానో ఫోన్లో తలదూర్చి వినియోగదారుణ్ని ఏమార్చి పబ్బం గడుపు కొంటున్నారు. ఆన్లైన్ మోసాలకు గురైన బాధితులు మాత్రం జరిగింది చెప్పుకోలేక, ఎవరికి చెప్పుకోవాలో తెలియక కుంగిపోతున్నారు. కంటికి కనిపించని ఆన్లైన్ శత్రువును మట్టికరిపించడం తేలికే. సైబర్ క్రైమ్ పోర్టల్ లోకి ఎంటర్ అయితే చాలు ఈమోసగాళ్ల భరతం ఇట్టే పట్టేయొచ్చు. ఆన్లైన్ మోసాల్లో చాలావరకు ఆడపిల్లలను టార్గెట్ చేసేవే ఉంటున్నాయి. చిన్న పిల్లలు, ఒంటరి మహిళలు లక్ష్యంగా సైబర్ కీచకులు వలపు వల విసురుతున్నారు. అసభ్యకరమైన వీడియోలు పంపడమో, చూపించడమో చేస్తూ వికృత ఆనందం పొందుతున్నారు. తెలిసీ తెలియక ఇలాంటి దుర్మార్గుల ఉచ్చులో చిక్కిన వాళ్లు పరువు పోతుందనే భయంతో మిన్నకుండిపోతున్నారు. ఈ నిర్లిప్తతే సైబర్ కేటుగాళ్లకు బలాన్నిస్తున్నది. మనల్ని ఎవరేం చేస్తారులే అన్న ధైర్యాన్నిస్తున్నది. మీకు ఎదురైన చేదు అనుభవం మరెవరికీ ఎదురు కావొద్దంటే సైబర్ క్రైమ్ను సంప్రదించడమే పరిష్కారం. 1930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ఫోన్ సర్వీసు అందుబాటులో ఉంటుంది. **https://www.cybercrime.gov.in 35005** ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చు.

### ఫిర్యాదు ఎలా?

పోర్టల్లోకి ఎంటర్ అయిన తర్వాత వ్యక్తిగత ఫోన్ నంబర్ ద్వారా రిజిస్టర్ అవ్వాలి. ఫిర్యాదు కేటగిరినీ తెలియపరచాలి బాధితులు మహిళలో, చిన్నారులో తెలపాలి. చైల్డ్ పోర్నోగ్రఫీ, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ మెటీరియల్ చూపించడం, అసభ్యకరమైన కంటెంట్ షేర్ చేయడం) పోర్నోగ్రఫీకి చెందినది కాకుండా ఇతర ఆన్లైన్ మోసాలకూ ఇక్కడే ఫిర్యాదు చేసే

### యువతకు అవగాహన కల్పిస్తున్నాం



ఆన్లైన్ మోసాల గురించి యువతకు అవగాహనా కల్పిస్తున్నాం. కాలేజీల్లో, పాఠశాలల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు, యువతకు ఆన్లైన్ మోసాల బారిన పడకుండా చూస్తున్నాం. ఒకవేళ ఎవరైనా ఆన్లైన్ మోసానికి గురైతే 1930 కి కాల్ చేసి, పరిష్కారం పొందాలని సూచిస్తున్నాం. స్కూళ్ళు, కాలేజీలు కాకుండా గ్రామాల్లో, పట్టణాల్లోని ప్రధాన కూడళ్ళ వద్ద సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహనా కల్పిస్తున్నాం.

**- బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్**

అవకాశం ఉంది. మొబైల్ క్రైమ్స్, సోషల్ మీడియా క్రైమ్స్, ఆన్లైన్ ఫైనాన్షియల్ ఫ్రాడ్స్, సైబర్ ట్రాఫికింగ్, రాన్సమ్వేర్ (మాల్వేర్ బాపతు దాడులు), హ్యాకింగ్ ఇలా ఎలాంటి మోసాలకు గురయ్యారో ఆప్షన్ ఎంచుకోవాల్సి ఉంటుంది. జరిగిన మోసానికి సంబంధించిన స్క్రీన్ షాట్లు, లావాదేవీల స్టేట్మెంట్లు, ఫోన్ కాల్ రికార్డింగులు ఏమైనా ఉంటే ఫిర్యాదుకు జతచేయడం మర్చిపోవద్దు.

### డబ్బు పోగొట్టుకుంటే ..

ఆన్లైన్ ఆర్థిక నేరాలను పరిష్కరించడానికి సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్మెంట్ సిస్టమ్ (సీఎఫ్సీఎస్ఆర్ఎమ్ఎస్) అందుబాటులో ఉంది. ఈ వ్యవస్థ ద్వారా సైబర్ నేరగాళ్లు లూటీ చేసిన సొమ్మును త్వరగా పొందే అవకాశాలూ కొంతవరకు ఉంటాయి. 1930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా మిగతా 2లో..

# వినూత్నంగా ఆస్తి పన్ను వసూళ్లు

తొర్రూరు, మార్చి 20 (జనంసాక్షి) : మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరైన ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్ అన్నారు. బుధవారం తొరూర్ పట్టణంలోని పేరుకుపోయిన బకాయి వసూళ్లలో భాగంగా కొన్నింటిని సీజ్ చేశామని డప్పులతో వినూత నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని. గులాబీ పూలు ఇచ్చి టాక్స్ కట్టాలని వినూత నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023 24 సంవత్సరానికి గాను భారీగా పేరుకుపోయిన ఆస్తి పన్ను దారులకు నోటీసులు ఇచ్చి రెండు మూడు రోజులుగా



సంబంధిత పేరుకుపోయిన బకాయిదారులకు మౌఖికంగా చెప్పున్నా కానీ ఇంతవరకు టాక్స్ కట్టని సముదాయాలను సీజ్ చేయడం జరిగిందన్నారు.

గులాబీ పూలు ఇచ్చి పేరుకుపోయిన మున్సిపల్ టాక్స్ కట్టాలని పూలతో వినూత నిరసన చేపట్టడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ఆస్తి పన్నుపై అధిక మొత్తంలో పెనాల్టీ పైన 90% మినహాయింపు ఇస్తున్నందున అందరూ ఉపయోగించుకొని పేరుకుపోయిన తమ ఆస్తి పన్నులను 90 శాతం మినయింపుతో సకాలంలో చెల్లించి లబ్ది పొందాలన్నారు అలాగే పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు దేవేందర్, పట్టాభి, నవీన్, ఉపేంద్ర, రేణుక, బిల్ కలెక్టర్లు శంకర్, యాకయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పూర్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ముల రవీందర్



భీమదేవరపల్లి, మార్చి 20(జనం సాక్షి) : తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాలయ్య రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడానికి సిద్ధమై తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మండల జేఏసీ చైర్మన్ ద్యగల సారయ్య, పేర్కొన్నారు, భీమదేవరపల్లి మండలంలోని కొప్పూర్ గ్రామాలలో ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు చైర్మన్ ద్యాగల సారయ్య,ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో కమిటీలు వేస్తూ అంబేద్కర్ సంఘాలను బలోపితం చేయడానికి గ్రామ గ్రామాన తిరుగుతూ ఆశయాలను కొనసాగించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండల కన్వీనర్లు బొల్లంపల్లి రాజు ఎల్లారి ప్రేమ్ రాజు ఆధ్వర్యంలో కొప్పూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం నూతన కమిటీ వేశారు. అధ్యక్షులుగా కొమ్ముల రవీందర్,ప్రధాన కార్యదర్శి గడిపే రమేష్, ఉపాధ్యక్షులు మంద రాజు, ప్రచార కార్యదర్శి సుంచు సతీష్, కోశాధికారి కొమ్ముల రవీందర్, కార్యవర్గ సభ్యులు ప్రసాద్ తుమ్మల ఎర్ర మొగిలి కుమ్మల కుమారస్వామి బిక్షపతి తుమ్మ రాజమౌళి చంద్రమౌళి కమ్ముల రవీందర్ గౌరవ సలహాదారులు అంబాల చక్రపాణి గడిపి బిక్షపతి గడిపే ఐలయ్య గడప కొమురయ్య కుమారస్వామి, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు రేణిగుంట్ల ప్రసాద్, దళిత సంఘాల నాయకులు తాడూరి చిరంజీవి, సుంచు రమేష్ నల్లగొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దుల్లో హై అలర్ట్

నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను రాకుండా వివిధ శాఖల సమన్వయంతో పర్యవేక్షణలో చెక్ పోస్ట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే అక్కడి సిబ్బందికి తగు సూచనలు చేశారు. మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన బందోబస్తు చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది విసిబుల్ గా ఉంటూ పోలింగ్ కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ అక్కడి ప్రజలకు ప్రశాంత వాతావరణంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎటువంటి గొడవలు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేలా తోడ్పాటు అందించాలని అవగాహన కల్పించాలన్నారు

## సైబర్ మోసానికి గురైతే చేయండి ఇలా

జరిగిన నష్టాన్ని పూడ్చు కోలేకపోయినా, జరగబోయే అనర్థాన్ని ఆపొచ్చు. పోలీసులు, బ్యాంకు అధికారుల మధ్య వారధిగా ఈ వ్యవస్థ పనిచేస్తుంది. డబ్బు అందుకున్న ఖాతాను స్తంభింపజేస్తారు అధికారులు. ఫోన్ నంబర్ ద్వారా నేరగాళ్లను ట్రాక్ చేసి బాధితులకు న్యాయం చేస్తారు. ఫిర్యాదు చేసే సమయంలో దగ్గర ఉంచుకోవాల్సిన డాక్యుమెంట్లు ఇవి. డబ్బులు డెబిట్ అయిన ఖాతా వివరాలు. బ్యాంకు స్టేట్మెంట్ ట్రాన్సాక్షన్ ఐడీ, ట్రాన్సాక్షన్ తేదీ, ట్రాన్సాక్షన్ డెబిట్ కార్డు ద్వారా చేసినట్లయితే కార్డు వివరాలు.

**ప్రాసెస్ ఇలా ..**

ఆన్లైన్లో ఆర్థిక మోసానికి గురైన బాధితుడు 1930 నంబర్కు ఫోన్ చేయగానే వ్యక్తిగత వివరాలు తెలియజేయాల్సి ఉంటుంది. వాటి ఆధారంగా బాధితుడి రాష్ట్రానికి చెందిన పోలీసులకు కనెక్ట్ చేస్తారు. జరిగిన మోసంతోపాటు పైన పేర్కొన్న వివరాలన్నీ చెప్పాలి. ఖాతాను ధ్రువీకరించిన తర్వాత పోలీసుల నుంచి సదరు అకౌంట్ ఉన్న బ్యాంకుకు సమాచారం అందుతుంది. ఫిర్యాదు అందుకున్న తర్వాత బాధితుడికి అక్నాలెడ్జ్మెంట్ వస్తుంది. జరిగిన ప్రాడ్కు సంబంధించిన పూర్తి వివరాలు పోర్టల్ అప్డేట్ చేస్తారు. బాధితుడు తెలిపిన వివరాల ఆధారంగా అధికారులు జరిగిన మోసానికి సంబంధించిన పూర్వాపరాలు తెలుసుకుంటారు. మరోవైపు బ్యాంకు ద్వారా నిందితుడి ఖాతా వివరాలు తెలుసుకుని, దానిని స్తంభింపజేస్తారు. నేరానికి సంబంధించిన సమాచారం సేకరించిన తర్వాత బాధితుణ్ని పిలిపిస్తారు. సంబంధిత కోర్టులో బాధితుడి ద్వారా దరఖాస్తు చేయిస్తారు. తర్వాతి స్టేజ్లో కోర్టు ఆదేశాల మేరకు నిందితుడి ఖాతా నుంచి బాధితుడికి పోలీసులు తిరిగి డబ్బు ఇప్పిస్తారు.

## బెల్లంపానకం, నాటుసారా ధ్వంసం

చింతలమానేపల్లి, మార్చి 20 (జనం సాక్షి) : మండలంలోని గూడెం గ్రామంలో నాటుసారా తయారు చేయడానికి సిద్దంగా వుంచి నటువంటి బెల్లం పనక, నాటుసారును ధ్వంసం చేసినట్లు ఎస్.ఐ నరేష్ తెలిపారు. గూడెం గ్రామంలో నాటుసారా స్థావరాలపై తనిఖీలు చేయగా ఆదే గ్రామానికి చెందిన ఒండ్రే రవికాంత్ ఇంటివద్ద 200లీటర్ల బెల్లం పానకం,5లీటర్ల నాటుసారా,ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## బ్యాక్ లాగ్ ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

ములుగు ప్రతినిధి,మార్చి20(జనం సాక్షి): టిఎస్డబ్ల్యూ ఆర్ఎస్,టిటిడబ్ల్యూ ఆర్ఎస్ లో 6,7,8,9వ తరగతులలో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీల సీట్ల ను భర్తీ చేయుటకు 2024 -25 విద్యా సంవత్సరం కొరకు ధరఖాస్తు చేసుకోవాలని ములుగు డిసిఓ యాదగిరి, ములుగు బాలికల ప్రిన్సిపాల్ శారద,ఏటూరు నాగారం ప్రిన్సిపాల్ అంకయ్యలు తెలిపారు. అర్హులైన విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని, చివరి తేదీ ఈనెల 23న ఉందని తెలిపారు. ఏప్రిల్ 21న పరీక్ష ఉంటుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. **www.tswreis.ac.in** సంప్రదించాలని తెలిపారు.

## ఉక్కు సంకల్పం

చేసిందని బలంగా నాటుకుపోయింది.బయ్యారంలో ఉక్కు పరిశ్రమపై ఆశలు వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం సందర్భం వచ్చినప్పుడల్లా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి స్పష్టమైన వైఖరి తెలిపింది.ఇక్కడ స్టీల్ ప్లాంట్ పెట్టడం సాధ్యం కాదని కేంద్రం ప్రకటిస్తే కేంద్రం గింద్రం జాంతానై సింగరేణి ఆధ్వర్యంలో మైనింగ్ జేపిచ్చి బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ప్రారంభం చేస్తా అని కేసీఆర్ ప్రకటించారు.కేంద్ర సహకారం లేకుండానే సింగరేణి రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని రాష్ట్ర వనరులతోనే ప్రారంభం చేసుకుంటామన్నకేసీఆర్ ఆదిశగా ప్రయత్నాలు చేయలేదు.కేంద్రం సహకరించినా సహకరించకపోయినా సింగరేణి టీఎస్ ఎండీసీ తెలంగాణ ప్రభుత్వమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమను నెలకొల్పుతుందని మంత్రి హోదాలో ఉన్నపుడు కేటీఆర్ కూడా మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ప్లాంట్ ఏర్పాటు చేసి 15వేల ఉద్యోగాలు కల్పిస్తామన్న కేటీఆర్ ప్రకటించారు.గత రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ఎన్ని చేసినా కేంద్రం నుండి మొండి చేయి చూపించడంతో బీఆర్ఎస్ మాటలు నీటి మూటలయ్యాయి. నాణ్యమైన ముడి ఖనిజం లేనందునే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ సాధ్యపడదనేది మోదీ సర్కార్ వాదన.మూడు మిలియన్ యూనిట్ల సామర్థ్యంతో నెలకొల్పాలనుకున్న ఉక్కు కర్మాగారానికి సంవత్సరానికి కనీసం 10 మిలియన్



టన్నుల ఇనుపఖనిజం అవసరమని 20 సంవత్సరాల కాలం ఈ కర్మాగారం నడపాలంటే 200 మిలియన్ టన్నుల ఖనిజం అవసరమని సంస్థ అధికారులు గతంలో అంచనా వేశారు. బయ్యారం,నేలకొండపల్లి,గూడూరు ప్రాంతాల్లో కేవలం 83 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజం లభ్యమవుతుందని తెలంగాణ లోని ఇతర జిల్లాలతో కలిపి 100 మిలియన్ టన్నుల ముడి ఖనిజం మాత్రమే అందుబాటులో ఉందని సెయిల్ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.ముడి ఖనిజం నాణ్యతగా లేదని నిపుణుల కమిటీలు రిపోర్టులు ఇచ్చారు దీంతో ప్రతిపాదన ఆగిపోయింది. ఫీజిబిలిటీ ఉంటే ఎవరైనా ఫ్యాక్టరీ పెడతారని అది ఉంది కాబట్టే తెలంగాణలో ఎరువుల కర్మాగారాన్ని ఏర్పాటు చేశామని కేంద్రం చెబుతుంది. కానీ బయ్యారంలో లభించే ముడి పదార్థంలో ఐరన్ శాతం తక్కువగా ఉందని దాంతో ఉక్కు ఉత్పత్తి సాధ్యం కాదని కేంద్రం ప్రకటించింది. చత్తీస్గఢ్ నుంచి ఖనిజాన్ని తీసుకొచ్చి ఉక్కు తయారు చేస్తే రవాణా ఖర్చులు తడిసిమోపెడై తయారైన ఉక్కు ధర మార్కెట్లో దొరికే ఉక్కు ధరతో పోటీపడలేని పరిస్థితి ఏర్పడుతుందని ప్రకటించారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వమైనా రాష్ట్ర ప్రభుత్వమైనా ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే ప్రజాధనాన్ని వృధా చేయడం తప్ప మరేమీ ఉండదని కేంద్రం ప్రకటించింది. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మించేందుకు అవసరమైన నీరు, డోలమైట్,బొగ్గు, విద్యుత్ వంటి వనరులు పుష్కలంగా ఉన్నాయని తెలంగాణ గత బీఆర్ఎస్ ప్రభుత్వం వాదించింది. బయ్యారం అడవుల్లో నాణ్యత కలిగిన ఇనుప ఖనిజం లక్షల టన్నుల్లో ఉన్నది. గతంలో సర్వే నిర్వహించిన జీఎస్ఐ సెయిల్ సింగరేణి వంటి సంస్థలు ఈ విషయాన్ని వెల్లడించాయి.

ప్రస్తుతం బరిలో ఉన్న అభ్యర్థులు గతంలో కూడా మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందారు. నాడు సాధ్యం కానీ స్టీల్ ఫ్యాక్టరీ నేడు ఎలా సాధ్యపడుతుందని ప్రజలు గమనిస్తూ ఉన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు కాస్త హడావుడి చేసి ఇక్కడి ఓట్లతో గట్టెక్కేందుకు ప్లాన్ చేస్తున్నదన్న విమర్శలు సైతం వ్యక్తమవుతున్నాయి. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ అంశంపై ఉమ్మడి వరంగల్,ఖమ్మం జిల్లా ఆదివాసీ,గిరిజన ప్రాంతవాసుల్లో ఆశ,నిరాశ,నిస్పృహలు కనిపిస్తున్నాయి. ఎన్నికల ఎజెండాగా మారుతున్న బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశం తాజాగా మరోసారి తెరపైకి వచ్చింది.ప్రచారసమయంలో ఉక్కు పరిశ్రమ పై ఇచ్చే హామీలను,చెప్పే మాటలను గుడ్డిగా ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరనేది అభ్యర్థులు గమనించి అధిష్టానంతో చర్చించి ఆమోదయోగ్యమైన ప్రకటనలు చేస్తే రాజకీయ భవిష్యత్తు ఉంటుందని తెలుసుకుంటే బాగుంటుంది.

# మంత్రి పొన్నం ప్రభాకర్ మీద లేనిపోని ఆరోపణలు చేస్తే ఖబర్దార్

● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు



భీమదేవరపల్లి, మార్చి 20(జనం సాక్షి) : ముల్కనూర్ లో ఒక ప్రహరీ గోడ నిర్మాణం ఘర్షణను భీమదేవరపల్లి మండల జెడ్పిటిసి వంగ రవి నిన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అక్రమ కేసులు పెడుతున్నారని మాట ఇరువురు వ్యక్తుల మధ్య జరిగే ఘర్షణను కాంగ్రెస్ పార్టీకి రుద్దడం సరైనది కాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సంబంధించిన వ్యక్తులకు ల స్థలంలో గాని కాంగ్రెస్ పార్టీ సంబంధించిన వ్యక్తుల స్థలాల్లో గాని ఇంకా ఏ పార్టీకి సంబంధించిన వ్యక్తుల స్థలాల్లో గాని ఏ రాజకీయ పార్టీ సంబంధించిన గొడవలు గాని అధికారం ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ మరి అందులో ముఖ్యంగా హుస్నాబాద్ శాసనసభ్యులు మంత్రి పొన్న ప్రభాకర్ కు ఎలాంటి సంబంధం లేదని మీడియా ముందు తెలిపారు. ఏదైతే జెడ్పిటిసి మాట్లాడినటువంటి ఏదైతే కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులను సంభవించిండో కొంతమంది ఉంటే ఉండవచ్చు కానీ అది వాళ్ల వ్యక్తిగత విషయం అని అన్నారు. ధర్నా శ్రీను ఏదైతే తన ఆరోపణ చేస్తున్నారో నాయకుల మీద గతంలో వ్యక్తిగత పంచాయతీలను ఉన్నటువంటి సమస్యలు అది భూముల పంచాయతీ కానీ పైసల విషయం కానీ కాంగ్రెస్ పార్టీ మీద నెట్టేస్తే భీమదేవరపల్లి కాంగ్రెస్ పార్టీ పక్షాన మేము ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మరి ఇంకోటి ఏ పార్టీ అయినా సరే అక్రమ కేసులు పెట్టే ఉద్దేశం లేదని ఆయన తెలిపారు. ఇంకొక విడేశం చెప్తున్నాను కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ మంత్రితో సహా కక్ష సాధింపు అటువంటి కుట్రగాని మాకు ఉన్నటువంటి సంస్కృతి మాది కాదని తెలిపారు. నిన్న జరిగిన ప్రెస్ మీట్ లో జడ్పిటిసి వంగ రవి మాట్లాడినటువంటి మాటలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని.ఇది కేవలం వ్యక్తిగత విషయాలు మాత్రమే కానీ మా పార్టీ నాయకులకు కానీ మా కాంగ్రెస్ కార్యకర్తల గాని ఎలాంటి సంబంధం లేదని ఆయన అన్నారు.

## పోషకాహారంపై అవగాహన

ఖానాపూర్, మార్చి 20 (జనంసాక్షి) : ప్రాజెక్టు పరిధిలోని భాదనకుర్తి అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ శ్రీలత పోషకాహారం పై అవగాహన కల్పించారు. బుధవారం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, పిల్ల తల్లులు, పిల్లలకు తీసుకోవాల్సిన ఆహార పద్ధతులపై వివరించారు. అంగన్వాడీ కార్యకర్త సలహాలు, సూచనలు పాటిస్తూ పోషక విలువలు ఉన్న ఆహారాన్ని సరైన సమయంలో తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ ఆకృతులను తయారుచేసి చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రేమలత, ఏఎన్ఎం యోక్షన, అంగన్వాడీ టీచర్ లీలారాణి, తదితరులు పాల్గొన్నారు.

## లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



పలిమెల, మార్చ్ 20 (జనంసాక్షి) : మహిళలకు అనేక రంగాలలో రిజర్వేషన్లు కల్పించి ప్రోత్సహించాలని లోడి సాంఘిక సేవా సంస్థ ప్రతినిధులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని లోడి మహిళా సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. తరతరాలుగా ఆడవారికి ఆశించిన రీతిలో వేతనం రాక అవమానాలు ఎదుర్కోలేక క్లారా జెట్కిన్ అనే మహిళ అంతర్జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేసి మార్చ్ 8 న తమ హక్కులను సాధించుకోవడం జరిగింది. ప్రభుత్వాలు మహిళలకు అనేక రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని, మహిళలు అన్ని రంగాలలో అభ్యున్నతిని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా బ్యాంకు మేనేజర్ మేకల మల్లేషం, నామని సుగుణ, వేల్పుల సరోజన, జల్లారపు మల్లిక, వెంకటస్వామి, స్వరూప మరియు స్వశక్తి గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌తో రైతు 'బంద్' !

మల్హర్, మార్చి 20 (జనంసాక్షి) : ఎన్నికల కోడ్ కారణంగా రైతు బంధు ఆగినదా లేక రైతుల బ్యాంకు ఖాతాలో నెమ్మదిగా రైతు బంధు డబ్బులు జమ అవుతున్నాయా లేదా అనే విషయం తెలియక రైతులుదిగులు చెందుతున్నారు. రైతు లకు తెలియ పర్చాలిసిన అగ్రికల్చర్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రైతు లకు ఎప్పటికప్పుడు తెలియ జేయాలిసిన అగ్రికల్చర్ అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యం తగదు అని రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలో ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలకు రైతు బంధు డబ్బులు వచ్చినాయో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు.వ్యవ సాయ అధికారులను ఫోన్ లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

## చిటకోడూరు రిజర్వాయర్ పనులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ బ్యూరో, మార్చి 20(జనంసాక్షి) : జిల్లాలోని చిటకోడూరు రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డ్యాం యొక్క ఆయకట్టు, తాగునీరు, తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి ఆర్ఎస్ ఘనపూర్, అశ్వారావుపల్లి మీదుగా ఈ డ్యాం లోకి నీరు చేరుతుందని తెలిపారు. రిజర్వాయర్ (డ్యాం) కు సంబంధించిన మరమ్మతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా రిజర్వాయర్ కు చెందిన భూ సేకరణకు సంబంధించి 75 ఎకరాలు పరిశీలనలో ఉందన్నారు. త్వరలోనే క్షేత్రస్థాయిలో ఎస్ఆర్ఎస్పి అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం గండిరామారం రిజర్వాయర్ కు సంబంధించిన పంపింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుధీర్, ఈఈలు మంగిలాల్, రవి, ఏఈ రాజేష్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవుల హక్కుల కోసం పోరాడిన గురువయ్య



వరంగల్ ప్రతినిధి : మార్చ్ 20 (జనం సాక్షి) : ఆకలి బాధలు లేని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించే సమసమాజం కోసం జీవితాంతం పోరాడి కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన బీరం గురవయ్య భౌతికంగా మనమధ్యలేకపోయిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగ ఉంటారని సిపిఐం ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి సారంపల్లి వాసుదేవరెడ్డి, సిపిఐం వరంగల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు కొనియాడారు. బుధవారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో గురువయ్య సమస్మరణ సభలో సిపిఎం పార్టీ నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురువయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏ ఆశయం కోసమైతే గురవయ్య ఎర్రజెండాను పట్టుకున్నడో ఆ జెండాను సమున్నతంగా నిలబెడుతామని ప్రతినబూనారు.

# ఓటుహక్కు లేని వారు దరఖాస్తు చేసుకోవాలి

తరిగొప్పుల మార్చి 20 (జనంసాక్షి) : ఓటువేయడం వయోజనుల సామాజిక బాధ్యత అని, ఓట్ల ద్వారా సమర్థులైన పాలకులను ఎన్నుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని తరిగొప్పుల తహశీల్దార్ కిష్టయ్య అన్నారు. బుధవారం రోజున స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాత నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వయోజనులు తప్పకుండా ఓటు హక్కును వినియోగించు కోవాలని పాటల రూపంలో వివరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 2024 సంవత్సరం జనవరి 1 నాటికి 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరూ ఓటు వేయడానికి అర్హులేనన్నారు. మండలంలో వయోజనులు ఎవరికైనా ఓటు హక్కు లేకుంటే వెంటనే పేరు నమోదు చేయించుకోవాలి ఓటరు గుర్తింపు కార్డు పొందాలని సూచించారు. ఎన్నికల కమీషన్ సూచన మేరకు వయోజనులందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని మండలంలో అధిక శాతం పోలింగ్ జరిగేలా సహకరించాలని అన్నారు. అలాగే గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలకు ఓటుహక్కు పట్ల అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. రవీందర్, టీం లీడర్ తిప్పర్తి శ్రీనివాసులు, కళాకారులు గద్దర్ సాంబయ్య, గడిపే బాలయ్య, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్ కుమార్, విజయ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

● జిల్లా పశు సంవర్ధక అధికారి డా.బి. శ్రీదేవి



రేగొండ,మార్చ్ 20(జనం సాక్షి) : మండల కేంద్రంలోని పశువుల దావాఖానా లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు జిల్లా పశువైద్య,పశు సంవర్ధక అధికారి డా.బి.శ్రీదేవి తెలిపారు.బుధవారం మండల పశువుల దవాఖానా ను ఆమె సందర్శించారు.100తెల్ల జాతి పశువులకు 150 నల్లజాతి పశువులకు టీకాలు వేసినట్టు ఆమె తెలిపారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 1200 పశువులకు టీకాలు వేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ఈనెల 15వ తేదీ వరకు కొనసాగుతుందని, సంబంధిత పాడి రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా వీ.మైథిలి, వి ఏ కవిత, లక్ష్మణ్,గోపాలమిత్ర కిషన్ పాల్గొన్నారు.

## దళిత బడుగు, బలహీన వర్గాల సమీక్ష సమావేశాలను విజయవంతం చేయాలి

చిట్యాల మార్చి 20 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో నెలకొన్న దళిత, బడుగు బలహీన వర్గాల సమస్యలను తెలుసుకునేందుకు జిల్లాలలో జరుగుతున్న సమీక్ష సమావేశాలను విజయవంతం చేయాలని టీఎస్ ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాలలో జరుగుతున్న సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని దళిత బహుజనులు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు విజయవంతం చేసి అంబేద్కర్ యువజన సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని, ఈ నెల 3,9, 10, 17 తేదీలలో కొన్ని జిల్లాల్లో సమావేశాలు జరిగాయని అలాగే 24న సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలలో, 31న కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలో, ఏప్రిల్ 7న హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, 21న మహబూబ్ నగర్ నాగూర్ కర్నూల్, జోగులాంబ, గద్వాల, నారాయణపేట, వనపర్తి, 28న వరంగల్, హనుమ కొండ, మహబూబాబాద్ ,జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగాం జిల్లాల సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.ఈ సమావేశాలను అంబేద్కర్ వాదులు మేధావులు, వివిధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, మండల అధ్యక్షులు సరిగోమ్ముల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు చైతన్యంగా ఉంటేనే గుర్తింపు

## పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలి



**జనగామ బ్యూరో, మార్చి 20(జనంసాక్షి ):** పద్మశాలి కులస్తులు చైతన్యంగా ఉంటేనే భవిష్య త్తులో అన్ని రంగాల్లో రాణించ చవ చ్చని పార్లమెంటు ఎన్నికల్లో అన్ని పార్టీలు పద్మశాలి కుల స్తులకు అవకాశం కల్పిం చాలని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల బాలరాజు విజ్ఞప్తి చేశా రు. బుధవారం ఆయన మాట్లాడుతూ బడ్జె ట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ కు ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం 25 వందల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పద్మశాలి కార్మికులు గుర్తింపు కార్డులతో పాటు వారికి బ్యాంకు రుణాలు అందించే ఆదుకోవాలని ఆయన కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో పద్మ శాలీలు అత్యధికంగా ఉన్న స్థానాల్లో అవకాశం కల్పించాలని అన్ని పార్టీలకు కోరడం జరిగిం దని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పద్మశాలి కార్పొ రేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటు తోపాటు సంఘం బలపేతానికి కృషి చేస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పద్మ శాలి రాష్ట్ర నాయకులు సామల పరమేశ్వర్, క్యామ వెంకటరమణ, పరికిపండ్ల అశోక్, గద్దె జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# హనుమకొండ కలెక్టరేట్లో డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశం




**వరంగల్ బ్యూరో, మార్చి 20 (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గత నాలుగు నెలలుగా స్వాధీనం చేసుకున్న మద్యం పదార్థాల వివరాలు, బ్యాంకుల ద్వారా జరిగిన నగదు లావాదేవీలు, ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసిన వస్తువుల వివరాలను సంబంధిత శాఖలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అడిగి తెలుసుకున్నారు. దీని ప్రకారంగా సమావేశ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలియజేస్తామన్నారు. సాధారణంగా మద్యం దుకాణాలకు ఎంత మద్యం కేటాయించ బడుతుంది, ఈ ఎన్నికల సమయంలో ఎంత తీసుకుంటున్నారనే వివరాలను డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనుమానాస్పద నగదు లావాదేవీలపై నిఘా పెట్టాలని, ఏక మొత్తంగా జరిగిన ఫోన్ పే,గూగుల్ పే ఖాతాలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణను అధికారులు, సిబ్బంది సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నిబంధన మేరకు అన్ని రకాలుగా విచారణ చేసి నగదు, ఇతర వస్తువుల జప్తు చేసి సంబంధిత అధికారులకు నివేదికను సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి గణేష్, ట్రైనీ ఐపిఎస్ శుభం నాగరాలే, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, డీఆర్డీవో నాగ పద్మజ, జిల్లా ఖజానా శాఖ డిడి రాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, హనుమకొండ ,కాజీపేట, పరకాల ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ప్రారంభం

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ బ్యూరో, మార్చి 20(జనంసాక్షి ):** పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నే పథ్యంలో కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి)ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎం.సి.ఎం.సి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సి.ఎం.సి) ఏర్పాటు ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయంలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. శాటిలైట్ ఛానల్ లు, కేబుల్ నెట్వర్క్లు, సోషల్ మీడియా, ఈ పేపర్ లో ప్రకటనలు, బల్క్ ఎస్.ఎం.ఎస్, వాయిస్ మెసేజ్ లు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా రాజకీయ ప్రకటనలను ఎం.సి.ఎం.సి నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మీడియా సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ జిల్లా పౌర సంబంధాల అధికారి బండి పల్లవి, అడిషనల్ పౌరసంబంధాల అధికారి కె.శ్రీనివాస రావు, ఎం.సి.ఎం.సి బృంద సభ్యులు శ్రీధర్ సురునేని, కన్న పరశురాములు, యూ. తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ్



**నేరడిగొండ మార్చి20(జనంసాక్షి)**గర్భిణి బాలింతలు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక వార్డు సభ్యులు సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని మథుర నగర్ కాలనీలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన (విహెచ్ఎస్ఎన్ డి)పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక వార్డు సభ్యులు సాబ్లే సంతోష్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకాహార విలువలపై గర్భిణులకు,బాలింతలకు సానిటైజేషన్ గురించి,ఐఎఫ్ఏ మాత్రల వాడకాన్ని ఉపయోగించే పద్ధతులను తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త శ్రావణి ఆశవర్కర్ గీత అంగన్వాడీ హెల్పర్ జ్యోతి గర్భిణులు బాలింతలు ప్రీ స్కూల్ పిల్లల తల్లులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదారత చాటిన బాల్యమిత్రులు



**ఖానాపూర్ మార్చి 20 (జనంసాక్షి)**1993-94 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రులు ఉదారత చాటారు. బుధవారం పట్టణంలోని విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న వారి మిత్రురాలు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా మిత్రబృందం తరఫున 65 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేసి బాధిత కుటుంబానికి బాసటగా నిలిచారు. మిత్రులంత కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన తీరు పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణ తో పాటు వారి బాల్య మిత్రులు మెరుగు శ్రీను, జోగు శ్రీను, ప్రభాకర్ రెడ్డి, రవి, రాజు, తదితరులు ఉన్నారు.

# కవిత ఓ కవిత శీర్షికన నేడు కవి సమ్మేళనం ప్రసారం



**వరంగల్ ఈస్ట్, మార్చి 20 (జనం సాక్షి)** ప్రపంచ కవితా దినోత్సవం పురస్కరించుకుని"కవితా ఓ కవితా" అన్న శీర్షికన ఆకాశవాణి వరంగల్ కేంద్రం గురువారం ఉదయం 7:15 నిమిషాలకు కవి సమ్మేళనం ప్రసారం చేయనుందని ఆకాశవాణి వరంగల్ కార్య క్రమ అధికారి ఇల్లెందుల రవికుమార్ తెలియచేశారు. ఆకాశవాణి వరంగల్ కేంద్ర ప్రాంగణంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో వల్లంపట్ల నాగేశ్వర రావు, డాక్టర్ జరీనా బేగం, చేపూరి రామారావు , డాక్టర్ మంతెన శంకర్, పొట్లపల్లి శ్రీనివాసరావు, రమేశ్వర రాజు, బిల్లా మహేందర్, వనపర్తి పద్మావతి, హాజీ నూరానీ ల రచనలు ముందుగా రికార్డ్ చేశామని రవికుమార్ తెలియజేశారు .ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ప్రసారం చేస్తున్న ఈ కవి సమ్మేళనంలో గేయాలు ,పద్యాలు, వచన కవితలు, మినీ కవితలు, మణిపూసలు ఇలా అన్ని ప్రక్రియలకు ప్రాధాన్యం ఇచ్చామని రవికుమార్ పేర్కొన్నారు.కేవలం గత నెల రోజుల కాలంలో ఎన్నో విశిష్ట కార్యక్రమాలకి రూపకల్పన చేసి ప్రసారం చేశామని ... కిసాన్ దినోత్సవం ఘనంగా నిర్వహించి 14 మంది రైతు సోదరులను సత్కరించామని, మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని ఎనిమిది రోజులపాటు వైవిధ్య భరితమైన కార్యక్రమాలను ప్రసారం చేశామని తెలిపారు

## గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



**చిట్యాల మార్చి 20 (జనం సాక్షి)** పాడి రైతులు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధకశాఖ జిల్లా డాక్టర్ శ్రీదేవి అన్నారు .ఈ మేరకు బుధవారం మండలంలో 57 టీకాలను పశువులకు వేయడం జరిగిం దని డాక్టర్ శ్రీదేవి తెలిపారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం కొనసాగుతుందని, ఈ వైరస్ ఎండాకాలంలో 14 రో జులు ,వానాకాలంలో నాలుగు వారాల వరకు జీవిస్తుంది .కనుక వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా పాడి పశువులకు వేయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి వెంకన్న, మండలపశువైద్యశాల డాక్టర్ మహతి, కవిత ,నెహ్రు, పశు మిత్ర, గోపాల మిత్రులు పాల్గొన్నారు.

# బ్రహ్మాచారికి డాక్టరేట్

### హర్షం వ్యక్తం చేస్తున్న బచ్చన్నపేట గ్రామస్తులు



**బచ్చన్నపేట మార్చి 20 ( జనం సాక్షి)** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఉప్పలోజు బ్రహ్మాచారికి హైదరా బాదులోని రవీంద్ర భారతి లో మంగళవారం జరిగిన ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్, ఫ్రెండ్ షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ భాషా సాంస్కృతిక భాషా సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అవార్డు కార్యక్రమంలో( డ్రాయింగ్ ) ఉప్పలోజు బ్రహ్మాచారి కి డాక్టర్ ఆఫ్ లేటరసి అవార్డు ట గౌరవ " డాక్టరేట్ " బిరుదు ఊను ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా బచ్చన్న పేటలో తాను చదువు చెప్పిన విద్యార్థులు. గ్రామస్తులు బ్రహ్మాచారికి డాక్టరేట్ రావడం పట్ల అభినందనలు తెలిపారు


## ఆదివాసీ సమస్యలపై ట్రైబల్ వెల్ఫేర్ కమిషన్ లో పిర్యాదు



**నూగూర్ వెంకటాపురం మార్చి 20(జనం సాక్షి ):-**ములుగు జిల్లా వెంకటాపురం మండలం గత కొంతకాలం క్రితం కొమరంభీం కాలనీకి చెందిన గిరిజన మహిళపై దాడికి పాల్పడ్డ గిరిజనేతరులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బుధవారం హైదరాబాద్ లో ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డిని గొండ్వానా సంక్షేమ పరిషత్.రాష్ట్ర కన్వీనర్ సోంది వీరయ్య,రాష్ట్ర అధ్యక్షులు పాయం. సత్యనాం ాయణ,రాష్ట్ర కార్యదర్శి పూనెం.సాయి కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ..వెంకటాపురం మండలం కొమరంభీం కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసీ మహిళలను దౌర్జన్యంగా కొట్టి తల పగలగొట్టారని దాడి చేసిన వలస గిరిజనేతరులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యకుండా,స్థానిక అధికారులు,ం ాజకీయ నాయకుల ఒత్తిళ్లతో కేసును తప్పు త్రోవ పట్టించారని తెలియజేశారు. అలాగేవలస గిరిజనేతరులు స్థానిక ఆదిమ తెగలపై దాడులు చేసినప్పటికి కేసులు నమోదు చేయడం లేదని ఆవేదన వ్యక్త పరిచారు.ఇకనైనా ఇలాంటి దాడులను అరికట్టి స్థానిక ఆదిమతెగలకు రక్షణ కల్పించాలని,అలాగే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు ఎల్టిఆర్,1/70 చట్టానికి విరుద్ధంగా భూములు,క్రయ విక్రయాలు జరగకుండా చూడాలని కోరారు.కొమరంభీం ఆదివాసులకు న్యాయం జరగకపోతే రాష్ట్ర హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

## పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం తగదు

### చైర్మన్ చిన్నం సత్యనారాయణ



**ఖానాపూర్ మార్చి 20 జనం సాక్షి**మునిసిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులలో ఎలాంటి నిర్లక్ష్యం తగదని మునిసిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణ అన్నారు. బుధవారం స్థానిక పార్కులో ఆయన పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. పార్కులో సేద తీరేందుకు వచ్చే వారికి ఎలాంటి అవరోధం కలగకుండా చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు శుద్ధి చేయాలన్నారు. ఆయన జన్నారపు శంకర్, సిబ్బంది మానాల శంకర్, తదితరులు ఉన్నారు

## సమతుల ఆహారాన్ని తీసుకోవాలి జెడ్పీ సీఈవో విజయలక్ష్మి



**చిట్యాల మార్చి 20 (జనంసాక్షి)** గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన సమతుల ఆహారాన్ని తీసుకోవాలని జెడ్పి సీఈవో విజయలక్ష్మీ,, డి డబ్ల్యూ ఓ నాగేశ్వరరావు, ఎమ్మార్వో ఖాజా మొహియొద్దీన్, ఎంపీడీవో రామయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద అన్నారు. బుధవారం మండలంలోని జూకల్ గ్రామంలో అంగన్వాడి టీచర్స్ ఏర్పాటుచేసిన పోషణ పక్వాడ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గర్భిణీలకు, బాలింతలకు పోషక ఆహారంపై అవగాహన కల్పించి వెయ్యి రోజుల ప్రాముఖ్యత లో భాగంగా మొదట గర్భిణీ దశ 270 రోజులు, ఒక సంవత్సరం బాబు 365 రోజులు. రెండు సంవత్సరాల 365 రోజులు మొత్తం వెయ్యి రోజుల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. హ్యాండ్ వాష్ , శానిటేషన్ ,డమేరియా, రక్తహీనత, వెయ్యి రోజులు యోగ యొక్క ప్రాముఖ్యత, కౌమార దశ, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, వర్షపు నీటి పరిరక్షణ, ఆయుష్ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన జీవితం, రక్తహీనత పెరుగుదల, పరిసరాల పరిశుభ్రత, స్వదేశీ బొమ్మలను ప్రోత్సహిస్తూ గిరిజన ప్రాంతాల్లో చిరుధాన్యాల ప్రాముఖ్యత, బాల్య రంభ విద్య, ఎర్లీ చైల్డ్ కేర్, ఎడ్యుకేషన్ కార్నర్ ని ఏర్పాటు చేసి తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు ఉండే రాగులు, సజ్జలు, సాధులు, కొర్రలు, జొన్నలు, కరివేపాకు చిరుధాన్యాల పైన అవగాహన కల్పించి రోజు ఆహారంలో వీటిని వినియోగించుకోవాలని తల్లులకు సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, ఆరుగురు పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నవత, పంచాయతీ సెక్రటరీ దేవేందర్, ఐసిపిఎస్ రాజకుమార్, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ,అంగన్వాడీ టీచర్స్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతులు

### బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

### భవన నిర్మాణ,నీటి సరఫరా తీరు పై క్షేత్ర స్థాయి పరిశీలన



**వరంగల్ బ్యూరో, మార్చి 20 (జనం సాక్షి)** నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతులు ఇవ్వడం జరుగుతుందని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటన లో భాగం గా బుధవారం హన్మకొండ పరిధిలోని బాలసముద్రం,నక్కల గుట్ట,సర్క్యూట్ రోడ్,శాంతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి భవన నిర్మాణ అనుమతులు,నీటి సరఫరా విధానం,పన్ను వసూళ్ల తీరు ను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమీషనర్ బాలసముద్రం ప్రాంతం లో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి టీ ఎస్ బి పాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నేపద్యం లో క్షేత్ర స్థాయి లో పరిలించి డాక్యుమెంట్స్ ను పరిశీలించి దరఖాస్తు తీరు ను టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.నక్కల గుట్ట రెడ్ బస్ క్యాంటీన్ ప్రాంతం లో నిర్మాణ అనుమతుల కోసం సమర్పించిన నక్ష (ప్లాన్) పరిశీలించి నిబంధనల ప్రకారం దరఖాస్తు చేశారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.నక్కల గుట్ట ప్రధాన రహదారి ప్రాంతం లోని చెన్నై షాపింగ్ మాల్ ప్రాంతం లో నూతనం గా నిర్మిస్తున్న షాపింగ్ మాల్ కు ఎన్ ఓ సి అనుమతుల నిమిత్తం పరిశీలన చేసిన కమీషనర్ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ తో పాటు సూచించిన కొలతలు తీసుకొని నిర్ధారణ జరిపించారు.బాల సముద్రం ప్రాంతం లో కొనసాగుతున్న పన్ను వసూళ్ల విధానాన్ని పరిశీలించి ఆన్ లైన్ ద్వారా బిల్లుల చెల్లింపు విధానాన్ని పరిశీలించారు. హన్మకొండ సర్క్యూట్ రోడ్ లో భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు స్వీకరించిన తరుణం లో కమీషనర్ పరిశీలన చేశారు. నీటి సరఫరా తీరు పరిశీలన లో భాగం గా శాంతి నగర్ లో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి స్థానికుల తో మాట్లాడిన కమీషనర్ నీటి సరఫరా సరిగా జరుగుతుందా? ఎంత సేపు నల్లా నీరు వస్తుంది? వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా అధికారులు నీటి క్లోరినేషన్ విధానాన్ని సరఫరా అవుతున్న నీటిని తీసుకొని ప్రయోగాత్మకంగా చేసి కమీషనర్ కు చూపించారు. ఇదే ప్రాంతం లో స్థానికులు ఫిర్యాదు చేస్తూ డ్రైనేజీ లు శుభ్రం చేయడం లేదని తెలుపగా స్పందించిన కమీషనర్ వెంటనే డ్రైనేజీ శుభ్రం చేయించాలని ముఖ్య ఆరోగ్యాధికారిని ఆదేశించారు.ఇట్టి కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సిటీ ప్లానర్ వెంకన్న డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఈ ఈ రాజయ్య డి ఈ సంతోష్ ఆర్ ఓ సుదర్శన్ టి పి ఓ లు సుష్మ బషీర్ ఏ ఈ లు మేనక విజయ లక్ష్మి శానిటరీ ఇన్స్పెక్టర్ లు గోల్కొండ శ్రీను అనిల్ ఆర్ ఐ రజని తదితరులు పాల్గొన్నారు

## సాగునీరు ఎప్పుడు ఇస్తారు. పంటలు ఎండిపోతున్నాయి. పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లిబీమార్చి20(జనం సాక్షి)** భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలం లో చేతికి వచ్చిన పంట సాగునీరు లేక పంట ఎండిపోతుంది. పశువుల మేస్తున్నాయి. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టు లో బావి నీళ్ల తో ట్రయల్ రన్ చేసి ప్రజలను నమ్మిస్తే ప్రజలు గుణపాఠం చెప్పారు. మీరు కూడా ఇలానే సాగునీరు ఇస్తా 1 లక్ష ఎకరాలు పారిస్తా అని ఉత్త ముచ్చట్లు చెప్పు హుస్నాబాద్ ప్రజలను మోసం చేస్తున్నారు.అకాల వర్షం వాళ్ళ పంట నష్ట పోతుంది. నష్ట పోయిన పంట కు నష్ట పరిహారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఏం చేసిందో మీ ప్రభుత్వం కూడా చేస్తుందని టిఆర్ఎస్ వాటికి ప్రజలు ఎలా ఓటుతో బుద్ధి చెప్పింద్రు అలాగే మీ కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ లోక్సభ ఎన్నికలతో ప్రజలు ఓటు బుద్ధి చెప్తారని కాళేశ్వరం ప్రాజెక్టు ముపిస్త అని మీరే అన్నారు. ఇప్పుడు ఏమో గౌరెల్లి ప్రాజెక్ట్ నింపుతా అని అన్నారు ఎలా నింపుతారు. సాగునీరు ఎలా ఇస్తారో చెప్పాలి. అన్ని మండలాలకు కాల్వలు లేంది ఎలా ఇస్తారు అని హుస్నాబాద్ ప్రజలను ఎందుకు నమ్మిస్తున్నారో చెప్పలి అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి ఎలక్షన్స్ స్టాంట్ మీద గేట్లు తెరిచాం అని చెప్పడం విడ్డురంగా ఉంది. రైతులకోసం గేట్లు లేపితే బాగుంటుంది అని విమర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ఇంచార్జ్ లాల సందీప్,సీని యర్ నాయకులు దొంగల కొమురయ్య, ప్రధానకార్యదర్శులు గుండెల్లి ప్రసాద్, రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీరందించేలా చర్యలు

## పంప్ హౌస్ మోటర్లకు మరమ్మతులు చేపట్టాలి

## విద్యుత్ ఉపకేంద్రం పనుల్లో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**చిన్న కాళేశ్వరం స్టేజ్ 2 పంప్ హౌస్ మరమ్మత్తు పనులను రెండు నెలల్లో పూర్తిచేసి వానాకాలం పంటకు సాగునీరు అందివ్వాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రం శివారు గారెపల్లిలో గల రెండవ దశ పంప్ హౌస్ సమీపంలోని బీరసాగర్ వద్ద నిర్మిస్తున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మందిరం, ఎర్ర చెరువులకు సాగు నీరు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై రెవిన్యూ, ఇరిగేషన్ అధికా రులతో బుధవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు నెలల కాలంలో పంప్ హౌస్ వద్ద గోదావరి నుండి పంప్ హౌస్ అప్రోచ్ కెనాల్, పంప్ హౌస్ మోటర్లు మరమ్మత్తులు తొందరగా పూర్తి చేయాలని చెప్పారు. మందిరం, ఎర్ర చెరువు నీటి సామర్థ్యాన్ని పెంచుటకు చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రెండవ పంప్ హౌస్ వద్ద నిర్మిస్తున్న విద్యుత్ ఉప కేంద్రం పనులు వేగవంతం చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఉప కేంద్రం నిర్మాణంలో పనులు జాప్యం కావొద్దని, పనులు నిరంతరాయంగా జరుగాలని చెప్పారు. పెండింగ్ లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. గోదావరి తీర ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన ఈ పనుల వల్ల 45 ఎకరాలకు సాగునీరు అందుతుం దని, ప్రాజెక్టు ద్వారా 13 చెరువులకు నీరు సరఫరా జరుగుతుందని, తద్వారా పంటలకు నీటి ఇబ్బందులు లేకుండా సమృద్ధిగా నీటి సరఫరా జరుగుతుందన్నారు. అప్రోచ్ కెనాల్ పంప్ హౌస్ మరమ్మత్తు పనులను పూర్తి చేసి ఎర్ర చెరువు , మందిరం చెరువు, కొత్తచెరువు, గారెపల్లి చెరువులను గోదావరి నీటితో నింపాలన్నారు. పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు, కాలువల నిర్మాణానికి కావలసిన భూ సేకరణ ప్రక్రియకు, అలాగే అవసరమైన నిధులు మంజూరుకు ప్రతిపాదనలు అందించాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం రెవిన్యూ ఇరిగేషన్ అధికారులతో కలిసి కాటారం మండలంలోని చింతల చెరువు, కొత్త చెరువు, మందిరం చెరువు, ఎర్రచెంవులను, మహాదేవపూర్ వద్ద ఆగిపోయిన పైపు లైను పనులను పరిశీలించారు. భూగర్భం నుండి పైపు లైన్లు వేస్తున్నందున రక్షణగా హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగీలాల్, తహసీల్దార్ నాగ రాజు, ఇరిగేషన్ డిఈలు ఉపేందర్, సూర్య, పరశురాం, ఏఈలు ఎం.ఈ.ఐ.ఎల్ ప్రాజెక్టు మేనేజర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

---

# నిరుద్యోగ యువత ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## అన్ని ధానాల్లో కన్న విద్యా దానం గొప్పది



**ఖానాపూర్ రూరల్ 20 మార్చి (జనం సాక్షి):** ఖానాపూర్ నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన నిరుద్యోగ యువతి యువకులకు దాదాపు 40 వేల విలువ గల గ్రూప్స్ తో పాటు గ్రూప్ 1 ,గ్రూప్ 2, డి ఎస్సి ,ఎస్ జి టి , స్టడీ మెటీరియల్స్ ను 50 మంది నిరుద్యోగ యువతి యువకులకు గత ప్రభుత్వ మంత్రి వ్యక్తిగత సహాయకులు కృష్ణంరాజు బుధవారం స్థానిక శాఖ గ్రంధాలయం ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ అన్ని ధానాల్లో కన్న విద్యా దానం గొప్పదని ఈ అవకాశాన్ని నాకు ఇచ్చి నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. నిరుద్యోగ యువత ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. నిరుద్యోగ యువతి యువకులకు చదువు పరంగా ఏవిధమైన స్టడీ మెటీరియల్ అవసరమున్న అందిస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రంధాలయం లో నీటి కొరత ఉందని చెప్పగా మూడు నెలల పాటు మంచి నీటి ని అందిస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మెటీరియల్ అందుకున్న యువత మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు గా పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నపటికి మాకు మెటీరియల్ లేక పోవడంతో కొంత మంది పోటీ పరీక్షలకు దురమవుతున్నారని అన్నారు. మా కొరకు స్టడీ మెటీరియల్ అందించిన కృష్ణంరాజు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో, లైబ్రేరియన్ పృథ్వి రాజ్, దూడం శ్రీనివాస్, తోటసత్యం ,నిమ్మలరమేష్,బీసీరమేష్,రాకేష్,శ్రీనివాస్,రాజన్న,నరేందర్,రాజేందర్ ,రాజేశ్వర్,రవి, ఓ కే ఆర్ మిత్ర బృందం పాల్గొన్నారు.

---

# పౌష్టికాహారం తీసుకొని రక్తహీనత లోపాన్ని అధిగమించాలి

## అంగన్వాడి సూపర్వైజర్ మనోహర



**బచ్చన్నపేట మార్చి 20 ( జనం సాక్షి)**అంగన్వాడి లలో 100% పౌష్టికాహారం తీసుకొని పిల్లలు. గర్భిణీలు. బాలింతలు రక్తహీనత లోపాన్ని అధిగమించాలని అంగన్వాడి సూపర్వైజర్ మనోహర అన్నారు. బుధవారం మండలంలోని గోపాల్ నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మూడు సంవత్సరాలలోపు పిల్లలలో బ్రెయిన్ పెరుగుదల శారీరక అభివృద్ధి ఎలా జరుగుతోందని అందుకు మన ఇంట్లో తల్లుల పాత్ర, చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యత వాటిలో ఉండే పోషక విలువల గురించి తెలిపారు. అదేవిధంగా ఎండాకాలం కాబట్టి పిల్లల పౌష్టికారం మంచినీరు అంగన్వాడి సెంటర్ లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించారు . అంగన్వాడి టీచర్లు పి లక్ష్మి. సిహెచ్ భాగ్య. ఆయాలు అంబవ్వ .యాదలక్ష్మి ఉన్నారు

---

# పోషకాహారం పై అవగాహన పెంచుకోవాలి



**స్టేషన్ ఘన్పూర్ , మార్చి 20 , ( జనం సాక్షి ) :**మాతా శిశు సంరక్షణకై ప్రతి ఒక్కరు పోషకాహారం పై అవగాహన పెంచుకోవాలని అంగన్వాడీ టీచర్స్ వేల్పుల సువర్ణ, తాళ్లపెల్లి రమ అన్నారు. మండలంలో ని మీదికొండ గ్రామంలో అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యం లో పోషణ పక్వాడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించా రు. ఈసందర్భంగా అంగన్వాడీటీచర్లు వేల్పుల సువర్ణ, తాళ్లపెల్లి రమ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కూలీలు కు,ఆటో యూనియన్ సభ్యులకు,కార్మికులకు, ఉపాధి హామీ కూలీలకు పోషకాలు పోషకాహరము గురుంచి, త్రాగు నీరు పరి శుభ్రతలపైన అవగాహన కల్పించడం జరిగింది. చిరు ధాన్యాలు, ఆకుకూరలు పోషకపార్థాల గురించి వ్యవసాయ కూలీలు కు ఆటో యూనియన్ సభ్యులకు,కార్మికులకు వివరించడం జరిగినది. ఉపాధి కూలీలకు, పోషకాహారం పై,త్రాగునీరు, పరిశుభ్ర తలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పోషకాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. ప్రతి సీజన్లో దొరికే పండ్లు,ఆకుకూరలు, చిరు ధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు, సమతుల ఆహారం తినాలని దానివలన పోషక విలువలు పెరిగి ప్రతి ఒక్క రూ ఆరోగ్యంగాఉంటారన్నారు. కలుషిత నీరు తాగడం వల్ల ఆరోగ్యాలు దెబ్బతింటాయని, శుద్ధి చేసిన మంచి నీటిని తాగడంవలన ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వేల్పుల సువర్ణ, తాళ్లపెల్లి రమ, గ్రామస్తులు ఎలిషాల మైపాల్, చిలువే రు ముత్యాలు, చిలువేరు వెంకటయ్య, వేల్పుల పోత రాజు, పొన్నం మల్లేష్, బూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి



**మంగపేట మార్చి 20(జనంసాక్షి)**మండలంలోని బుక్కంపేట గ్రామపంచాయతీ పరిధిలోని జబ్బోనిగూడెం శివారు ప్రాంతంలో ప్రమాదశాత్తూ అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడడంతో ట్రాక్టర్ డ్రైవర్ మహమ్మద్ యాకూబ్ పాషా (38) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం..మృతుడు జబ్బోనిగూడెం ప్రాంతం లోని గౌరారం వాగు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక క్వారీ (పట్టా రైతుల) కి రోడ్డు వేసేందుకు నెమళ్ళ గుట్ట నుండి మొరం తరలిస్తున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్ నడుపుతున్న యాకుబ్ పాషా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపు తప్పడంతో పంట కాలువలో బోల్తాపడడంతో ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై గొదరి రవికుమార్ సంఘటనలు పరిశీలించి స్వయంగా తానే మృతదేహాన్ని బయటికి తీయడం జరిగింది. అనంతరం మృతదేహాన్ని పంచనామ పూర్తి చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. మృతుడు యాకుబ్ పాషా కు భార్య,ఇద్దరు అమ్మాయిలు,కొడుకు ఉన్నారు.

# ప్రతి ఒక్కరం పక్షులను కాపాడుకుందాం



**వరంగల్ ఈస్ట్, మార్చి 20 (జనం సాక్షి)** ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా చాణక్య విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులకు డాక్టర్ సంపత్ పక్షుల ప్రేమికుడు ఇంటి యందు రకరకాల పక్షులను పెంచుతూ వేసవికాలంలో పక్షులను రక్షించే విధానాలను విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వినోద్ కుమార్ మాట్లాడుతూ వేసవికాలంలో చెరువులు కుంటలు ఎండిపోతాయి కాబట్టి ప్రతి ఇంటిలో నీటి తొట్టిలను ఏర్పాటు చేయాలని ప్రస్తుత కాలంలో సెల్ టవర్ల వల్ల రేడియేషన్ బారినబడి ప్రస్తుత కాలంలో అంతరించిపోయిన అనేక పక్షుల జాతులు బట్టమేకపిట్ట పిచ్చుకలు వడ్రంగిపిట్ట పాలపిట్ట మొదలైన పక్షులు రాబోయే తరానికిపాఠ్యపుస్తకాలలో చూడడం తప్ప నిజమైన పక్షులను చూసే అవకాశం లేకుండా పోతుంది. కాబట్టి ఉన్న పక్షులను కాపాడుకునే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి కుండలను ఏర్పాటు చేసి ఉన్న పక్షులను రక్షించుకుందాం అని పాఠశాల కరస్పాండెంట్ అచ్చ వినోద్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ రహమద్ అలీ శ్వేత సంధ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పాలకుర్తిలో కేంద్ర బలగాల కవాతు



**పాలకుర్తి మార్చి 20 (జనం సాక్షి)** వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం మండల కేంద్రంలోని సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సి ఆర్ పి ఎఫ్, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు, గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు కవాతు నిర్వహించారు, ఈ సందర్భంగా వర్ధన్నపేట ఏసీపి నర్సయ్య మాట్లాడుతూ భారత ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల షెడ్యూలు విడుదల చేయడంతో ఎన్నికలు అయ్యేంతవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు, ప్రశాంతమైన వాతావ రణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఎస్సై సాయి ప్రసన్న కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# అంగరంగ వైభవంగా ధ్వజస్థంభం ప్రతిష్టాపన



**బెల్లంపల్లి, మార్చి 20, (జనంసాక్షి)** :బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో బుధవారం ధ్వజస్థంభం ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగింది. శృంగేరి శివగంగ పిఠాధిపతి పురుషోత్తమ భారతి మహాస్వామి పర్యవేక్షణలో వేద పండితుల చేత గంగాధర దేవాలయం, భక్తాంజనేయ స్వామి ఆలయాల్లో ధ్వజస్థంభం ప్రతిస్థాపన జరిగింది. గంగాధర దేవాలయంలో ఈనెల 18 నుంచి 20 వరకు శివ పంచాయతన నవగ్రహ శిఖర యంత్ర మూర్తి ప్రతిష్టాపన నిర్వహించగా బుధవారం ధ్వజస్థంభం ప్రతిష్టించారు. చిన్నారుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో గంగాధర దేవాలయ కమిటీ, హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వానల్పడ్ గ్రామంలో భైంసా రూరల్ అంగన్వాడి యూనియన్ సమావేశం



**భైంసా మార్చ్ 20 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,బుదు వారం రోజు అంగన్వాడి యూనియన్ భైంసా రూరల్ సమావేశం వానల్ పాడ్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. దీనికి అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి లలిత, హాజరై మాట్లాడుతూ నిరంతరం అంగన్వాడి టీచర్ల ఆయాల సమస్యలపై పోరాడుతున్న సంఘం %జ×ుఖ% కావున పోరాటాలకు ఆకర్షితులై %ుచీ+ూ% సంఘం నుంచి 48 మంది అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు ఈరోజు %జ×ుఖ% సంఘంలో చేరడం జరిగింది, సిఐటీ యూ పోరాట ఫలితంగా ఒకపూట బడి ఉంచుకోవడం జరిగింది, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోశెట్టి, అంగన్వాడి యూనియన్ పాల్గొన్నారు

# బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం



**మల్హర్, మార్చి 20(జనంసాక్షి)**మండలంలో పెద్దతూండ్ల గ్రామంలో గత 13 సంవత్స రాలుగా పేద కుటుంబాల విద్యార్థులకు విద్యన ందిస్తున్న బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ కరస్పా ండెంట్, ప్రిన్స్ పాల్ వాల శశిధర్ రావు దం పతుల ఆధ్వర్యంలో ఇటీవల పాఠ శాల 13వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభ వంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన మండల పాత్రికేయులు చింతల కుమార్ యాదవ్, రాజబాబు,చొప్పరి రాజయ్య, బుర్ర సుధాకర్, రాగం కుమార్ లను శాలువా,మెమోంటో లతో ఘనంగా సన్మానించారు .కార్యక్రమానికి ముందుగా పాఠశాలలో చదువుతున్న చిన్నారులతో బొకేలు అందజేసి పాత్రికేయులకు ఘన స్వాగతం పలికారు.13 ఏళ్లుగా పాఠశాలను కొనసాగిస్తూ ఎంతోమంది దంపతులకు పాత్రికేయులు అభినందించి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అడవి అమ్మ లాంటిది సకల జీవకోటికి ప్రాణాధారం

## గుండేటి యోగేశ్వర్ పర్యావరణవేత్త



**చెన్నూర్, మార్చి, 20 (జనం సాక్షి)** ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అడవులు మానవునితోపాటు సకల జీవకోటి మనుగడకు ఆధారాలు భూగోళంపై జీవరాసుల పరిణామ క్రమంలో విద్యావంతుడైన నేటి ఆధునిక మానవుడు తన విజ్ఞానంతో వనరులను విపరీతంగా వినియోగించుకుంటూ తనను రక్షించే అడవులను సైతం మితిమీరిన కోరికలతో కోపంతో దుష్ట చేష్టలతో స్వలాభం కొరకు అటవీ సంపదను నాశనం చేస్తూ తన మనుగడను ప్రశ్నార్థకం చేసుకుంటున్నాడు. ప్రాణకోటి జీవులకు రక్షణగా ఉండే అటవీ ఆవరణ వ్యవస్థను చిన్న భిన్నం చేస్తున్నాడు మానవునికి ఆధారమైన ఆహారపు గొలుసు ను కాపాడే వనాలను విచ్చలవిడిగా నరికి వేస్తూ సకల జీవకోటి వినాశనానికి నేటి మానవుడు కారణమవుతున్నాడు. అడవి అంటే అమ్మలాంటిది అన్ని జీవులను అక్కున చేర్చుకొని అమ్మలా కాపాడుతుంది. ఆహారం ఔషధాలను ఇస్తుంది. ఆశ్రయం తో పాటు మానవుని మొనగాలకు కావలసిన ప్రాణవాయువును ఇస్తుంది. ఇలా అన్ని విధాల ఆదుకుంటుంది. అందుకే అడవిని తల్లి లాంటిది అని అంటారు. అడవి తల్లికి దండాలు అని కొలుస్తారు. వనదేవతలు అని పూజిస్తారు. అందుకే అడవులు కేవలం మానవుని కోసమే మాత్రమే కాదు అది సకల ప్రాణుల మనుగడ కోసం అని తెలుసుకుందాం భావితరాలను కాపాడుకుందాం.అడవుల పరిరక్షణబీ నేటి కాలంలో ప్రభుత్వాలు ఎన్ని కోట్లాది రూపాయలు వెచ్చించిన అవినీతికి స్మగ్లర్ల ధన దాహానికి అడవి తల్లి బలైపోయి బక్క చిక్కిపోతుంది .ఒక చెట్టు నరికితే రెండు మొక్కలు నాటి వాటిని కాపాడాలి అని, రహదారుల ప్రక్కన ఏపుగా పెరిగిన ఒక చెట్టును తొలగిస్తే తొమ్మిది మొక్కలు నాటి ఏపుగా ఎదిగేంతవరకు సంరక్షించాలి అని, పర్యావరణ చట్టాలు నొక్కి చెబుతున్న పాలకుల చెవులకు వినబడడం లేదు. అందువలన పచ్చదనాన్ని పండించే అటవీ సంపద అందమైన అబద్ధం గా మిగిలిపోతుంది.అడవులను నరికితే అన్ని అనర్థాలేబీ ఈ రోజుల్లో మానవ మనుగడకు అవసరమైన ఆహార ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి, వర్షపాతం తగ్గి కరువు ఏర్పడుతుంది .భూగర్భ జలాలను అడుగంటి ఉన్నాయి ,గాలిలో కార్బన్డయాక్సైడ్ పెరిగిపోయి గ్లోబల్ వార్మింగ్ ఏర్పడి తద్వారా ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడు తున్నాయి గ్రీన్ హౌస్ వాయువులు ఏర్పడతాయి తీర ప్రాంతాల్లో సునామి లాంటి జల ప్రళయాలు ఏర్పడతాయి భూసారం కొట్టుకుపోతుంది ఇలా చాలా అనర్థాలకు గురికావలసిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయిఅటవీ సంపద వలన ఎన్నో లాభాలుబీ ఆహారం ,ఆశ్రయం, ఔషధాలు, అటవీ ఉత్పత్తులు, కలప, కాగితం ,పండ్లు ,పట్టు, పత్తి ,తేనె జిగురు, సుగంధ ,వనమూలికలు మొదలైన అడవుల వలన లభిస్తాయి, జంతువులు వదిలే కార్బన్డయాక్సైడ్ ను మొక్కలు గ్రహించి మనకు అవసరమైన ప్రాణవాయువును అందిస్తాయి ఏపుగా పెరిగిన ఒక చెట్టు సుమారు 25 వేల కిలోమీటర్లు తిరిగిన కాలుష్యాన్ని నివారిస్తుంది. ఒక హెక్టారు గ్రీన్ బెల్ట్ ఏరియా 30 నుండి 50 టన్నుల దుమ్ము కణాలు పీల్చుకుంటుంది 100 చదరపు మీటర్ల ఆవరించి ఉన్న చెట్టు ఆకులు ప్రతిరోజు ఒక కిలో గ్రామ్ ఆక్సిజన్ విడుదల చేస్తుంది. ఈ ప్రాణవాయువల్ల మానవ మనుగడకు ఎంతో లాభం చేకూరుతుంది. పచ్చదనం పెంపునకు పరిష్కారంబీ ప్రతి వ్యక్తి తన పుట్టినరోజు నో లేదా ఏదైనా శుభ రోజులలో శుభకార్యాల్లో మొక్కలు పండ్లు లేదా నీడనిచ్చే మొక్కలు నాటి సంరక్షించాలి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అటవీ శాఖ అడవుల పెంపకం చేపట్టాలి సామాజిక అడవులు విరివిగా చేపట్టాలి భారత అటవీ చట్టం 27 తెలంగాణ ఫారెస్ట్ 7, భారత పర్యావరణ చట్టాలను కచ్చితంగా అమలు చేయాలి చట్టాల ప్రకారం 33% అడవుల సమతుల్యతను కాపాడాలి అడవులు ఉంటేనే అన్నీ ఉంటాయి మానవునితో పాటు ఎన్నో ప్రాణాలు హాయిగా బ్రతకడానికి ఆశ్రయం దొరుకుతుంది. అడవి అంటే నీరు, ప్రాణప్రదమైన అడవి తల్లిని నేటి సమాజంలోని మనమంతా మేల్కొని అడవుల ప్రాధాన్యతను గుర్తించి అడవుల పెంపకంతో పాటు సంరక్షణ కొరకు అందరం చేయి చేయి కలిపి మనమంతా మన వంతుగా చైతన్యం తెచ్చేందుకు అడుగులు వేద్దాం అడవుల మనుగడకు మన వంతుగా చేయూతనిచ్చి పచ్చని గొడుగు లాంటి చెట్లను కాపాడుకుందాం అని, పర్యావరణ వేత్త పర్యావరణ విద్య జిల్లా కోఆర్డినేటర్ ఈ సందర్భంగా కోరడం జరిగింది.



# మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ కేంద్రాలను అంతరాష్ట్ర సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత

## పర్యవేక్షించిన డిసిపి అశోక్ కుమార్ , ఏసీపి వెంకటేశ్వర్లు



**చెన్నూర్, మార్చి, 20 (జనం సాక్షి)** నియోజకవర్గంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల భద్రతను కట్టు దిట్టం చేస్తూ రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోస్టులను రామగుండం సిపి ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల నేపథ్యంలో అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా ముందస్తు చర్యలలో సిర్వంచ నుండి అంతరాష్ట్ర బ్రిడ్జి మీదుగా రాకపోకలను సాగిస్తున్న వాహనాలను చెన్నూరు ప్రాంతం నుండి వస్తున్న వాహనాలను నిలిపి అనుమానితులను ప్రశ్నించారు వాహనాలను పోలీసులు అధికారుల సమక్షంలో క్షుణంగా తనిఖీ చేయాలని అక్కడక్కడ విధుల్లో ఉన్న అధికారులకు సిబ్బందికి సూచించారు రాబోయే ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చెక్పోస్టులు కీలకపాత్ర వస్తాయని అన్నారు. మంచిర్యాల జోన్ చెప్పు పోస్టులో సాయుధ బలగాలతో కూడిన మహారాతో పకడ్బందీగా చెక్పోస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం డబ్బు ప్రజలను ప్రలోభపెట్టే వస్తువులను రాకుండా వివిధ శాఖల సమన్వయంతో పర్యవేక్షణలో చెక్ పోస్ట్ లను నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది. మావోయిస్టు ప్రభావిత అన్నారం లాంటి గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన బంధవస్తు చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు పోలీస్ సిబ్బంది విజిబుల్ గా ఉంటూ పోలింగ్ కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ అక్కడి ప్రజలకు ప్రశాంత వాతావరణంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎటువంటి గొడవలు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేలా తోడ్పాటు అందించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ సిఐ రవీందర్ రూరల్ సీఐ సుధాకర్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.